ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ : 22.01.2026 సమయం : 1810 గంటలు

ముఖ్యాంశాలు

1. కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాల విధానాల వల్ల సింగరేణి సంస్థ నష్టాల్లో కురుకుపోయిందని, గనుల వేలంలో అస్థిరత చోటుచేసుకుంటోందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు.

2. యోగా, స్వచ్ఛ భారత్ వంటి అంశాలను ప్రజా ఉద్యమాలుగా మార్చడంతో పాటు విధాన నిర్ణయాలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా చేసిన ఘనత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకే దక్కుతుందని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ వర్మ అన్నారు.

3. సింగరేణి ప్రజల ఆస్తి అని, అది దోపిడికి గురి కాకుండా కాపాడుతామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చెప్పారు.

4. నగరాల్లోని మహిళా సంఘాలకు కూడా బస్సులు కేటాయిస్తామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

కిషన్ రెడ్డి

కాంగ్రెస్, బీఆర్ఎ ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధివిధానాల వల్ల సింగరేణి సంస్థ నష్టాల్లో కురుకుపోతోందని, గనుల వేలంలో అస్థిరత చోటుచేసుకుంటోందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. ఈ రోజు ఆయన హైదరాబాద్ లో విలేఖరులతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం బొగ్గు గనుల వేలం నిర్వహించలేకపోతే.. ఆ పని చేయడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. బొగ్గుగనుల వేలానికి సంబంధించి తమ మంత్రిత్వ శాఖ ఇద్దరు సభ్యులతో కమిటీ ఏర్పాటు చేసిందని, ఆ కమిటీ ఇచ్చే నివేదిక మేరకు భవిష్యత్ కార్యాచరణ ఉంటుందని ఆయన తెలిపారు. గత
బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 32 వేల కోట్ల రూపాయలకు పైగా అప్పులు పెరిగాయని, కార్మికులకు 47 వేల కోట్ల రూపాయలు బకాయి పడిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తోందని, ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్త శుద్ధి ఉన్నా.. దీనిపై తక్షణం విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

MSM

గవర్నర్

యోగా, స్వచ్ఛ భారత్ వంటి అంశాలను ప్రజా ఉద్యమాలుగా మార్చడంతో పాటు విధాన నిర్ణయాలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా చేసిన ఘనత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకే దక్కుతుందని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ

వర్మ అన్నారు. హైదరాబాద్ ఎల్.బి. స్టేడియంలో పి.ఎమ్ సంసద్ ఖేల్ మహోత్సవ్ – 2025-26ను గవర్నర్ ఈ ఉదయం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ ప్రసంగిస్తూ... ప్రధానమంత్రి దార్శనికతతో భారత్ ను క్రీడాశక్తిగా తీర్చిదిద్దుతున్నారని హర్షం వ్యక్తం చేశారు. క్రీడలు ఆత్మస్థైర్యాన్ని , ఆత్మగౌరవాన్ని పెంచుతాయని , అవి మన క్రీడాకారుల స్థాయిని అంతర్జాతీయంగా చాటుతున్నాయని అన్నారు.

ఎమ్.ఎస్.ఎమ్

గవర్నర్ పర్యటన

రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సూర్యాపేట జిల్లాలో రేపు పర్యటి స్తారు. హుజూర్ నగర్ నియోజకవర్గంలోని మట్టపల్లి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానాన్ని సందర్శించి, ఆలయ కొత్త సత్రం భవనం, వంటశాలలకు, నియోజకవర్గంలో ప్రభుత్వ వ్యవసాయ కళాశాల , కోదాడలో జవహర్ నవోదయ విద్యాలయానికి శంకుస్థాపన చే స్తారు. అనంతరం మట్టపల్లిలో అధికారులతో సమీక్షిస్తారని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు.

పీటీసీ, నల్గొండ

భట్టి:

సింగరేణి ప్రజల ఆస్తి అని, అది దోపిడికి గురి కాకుండా కాపాడుతామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సింగరేణి సంస్థపై విపక్షాలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నాయని ఆయన ఈరోజు ఆదిలాబాద్ లో తనను

కలిసి విలేఖర్లతో అన్నారు. కొత్త జిల్లాలను ఎత్తివేస్తారనే ప్రచారాన్ని ఆయన తోసిపుచ్చారు.

కాగా, ఆసిఫాబాద్ జిల్లా జైనురు మండలం జంగంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. పాదయాత్రలో తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యకు బడ్జెట్ లో పరిష్కారం చూపిస్తామని ఉప ముఖ్యమంత్రి చెప్పారు.

పీటీసీ, ఆసిఫాబాద్ డెస్క్

కేటీఆర్ నోటీసులు

రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కే. తారకరామారావుకు సిట్ సీఆర్పీసీ 160 కింద నోటీసులు జారీ చేసింది. హైదరాబాద్ నంది నగర్‌లోని ఆయన నివాసానికి వెళ్లిన పోలీసులు.. ఈ నోటీసులు అందజేశారు. రేపు ఉదయం 11 గంటలకు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరుకావాలని సిట్ ఆదేశించింది.

ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే మాజీ మంత్రి హరీశ్‌రావును సిట్ విచారించింది.

పీటీసీ, హైదరాబాద్

జూపల్లి

రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, మహిళల సాధికారిత కోసం అనేక పథకాలు అమలు చేస్తుందని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం

వల్ల వారి ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ లో స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలను ఆయన ఈరోజు పంపిణీ చేశారు. 153 స్వయం సహాయక సంఘాలకు 47 లక్షల 15 వేల రూపాయల చెక్కును ఆయన అందజేశారు.

పీటీసీ, నాగర్ కర్నూల్

బేటీ బచావో బేటీ పడావో

బేటీ బచావో బేటీ పడావో పథకం అమలులోకి వచ్చి నేటితో 11 ఏళ్లు పూర్తయింది. ఆ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ సామాజిక వేదికగా స్పందిస్తూ, భారతదేశంలో ఆడపిల్లలను లక్ష్మీదేవిలా పరిగణిస్తారని , నేడు వారు అనేక రంగాలలో నూతన అధ్యాయాలను సృష్టిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. లింగవివక్షను నివారించే క్రమంలో ప్రధాన మంత్రి 2015 జనవరి 22న హరియాణాలోని పానిపట్ లో ఈ పథకాన్ని ప్రారంభించారు.

ఎన్ఎస్ డీ

పొన్నం-బస్

గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాలకు బస్సులను కేటాయించడం ద్వారా వారి ఆర్థిక స్థితిగతులు మెరుగుపరిచామని, అదే తరహాలో నగరాల్లోని మహిళా సంఘాలకు కూడా బస్సులు కేటాయిస్తామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హైదరాబాద్ మహానగర పాలక సంస్థ – జీహెచ్ఎంసీ

పరిధిలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు త్వరలో ఎలక్ట్రిక్ బస్సులను అందజేస్తామని ఆయన తెలిపారు.

డెస్క్

ప్రగతి

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ క్రియాశీల పాలన సమయానుకూల అమలుకు సంబంధించిన ఫ్లాగ్ షిప్ వేదిక 50వ సమావేశాన్ని విజయవంతంగా ముగించింది. ప్రధాన మంత్రి 2015లో ప్రారంభించిన ఈ పథకం అనేక మౌలిక సదుపాయాలు కల్పిస్తోంది. ఈ ప్రత్యేక శ్రేణిలో భాగంగా ఈరోజు గుజరాత్ లోని అహ్మదాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టు మొదటి దశకు సంబంధించిన విశేష కథనాన్ని అందిస్తున్నాం.

గృహ నిర్మాణ పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సుమారు 12 వేల 9 వందల 25 కోట్ల రూపాయల అంచనాతో 40.03 కిలోమీటర్ల పొడువు గల ప్రాజెక్టును చేపట్టారు. 2018 ఏప్రిల్ 25న ఆమోదం పొందిన ఈ ప్రాజెక్టు దశల వారీగా పూర్తవుతూ.. నేడు నగర వ్యాప్తంగా సమర్థమైన రవాణా సేవలు అందిస్తోంది.

NSD

కేటీఆర్ – జిల్లాలు

రాష్ట్రంలో జిల్లాల విభజన పేరుతో ప్రభుత్వం గందరగోళం సృష్టిస్తోందని, రాజన్న సిరిసిల్ల జిల్లాను ఎత్తివేయాలని కుట్రలో ముఖ్యమంత్రి ఉన్నారని బీఆర్ఎస్

కార్యనిర్వాహక అధ్యక్షుడు కె. తారకరామారావు ఆరోపించారు. సర్పంచుల ఎన్నికల్లో ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొన్నందు వల్ల కార్పొరేషన్ ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం భయపడుతోందని ఆయన ఈరోజు సిరిసిల్లలో వ్యాఖ్యానించారు.

పీటీసీ, రాజన్న సిరిసిల్ల

రోడ్డు భద్రత - సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ లో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని రవాణా శాఖ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ , వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ , జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్, జిల్లా ఎస్పీ మహేష్ బీ గీతె పాల్గొన్నారు.

పి టి సి, రాజన్న సిరిసిల్ల జిల్లా

రోడ్డు భద్రత-కొత్తగూడెం

భద్రాద్రి కొత్తగూడెంలో ఈరోజు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్కరు రహదారి నిబంధనలు పాటించాలని శాసనసభ్యుడు కూనంనేని సాంబశివరావు కోరారు.

బైట్- సాంబశివరావు

పీటీసీ, కొత్తగూడెం